Keto Akademy
పాకిరి -{ వీడికి కొంచెం దురదెక్కువ }

Hero- పుండు

Story, Screenplay, Direction, Songs- puri ja GAN nadh

Starting Scene :- A Person Explaning to Shinde with photos.

పెరుగుతున్న Hyderabad తో పాటు మురికి వాడలు పెరిగాయి, జనాలకు దురదలూ పెరుగుతున్నాయి. దీనికంతటికి కారణం హ్యాండ్ గజ్జియా, ఇదంతా చేస్తుంది కొందరే, వారు అందరికి అంటిస్తున్నారు. చంపడం, దురద అంటిస్తాని భయ పెట్టడం, వారి దగ్గర నుండి డబ్బులు తీసుకోవడం వీరి Business. వీరంతా జాలిమ్ భాయ్ కింద పని చేస్తారు. వాడు మాత్రం కనిపించడు దుబాయ్ లో ఉంటాడు . వాడికి Right Hand ఈ నాయర్ గాడు.

News :- సయ్యద్ అలి బాషా ఖాన్(షిండే) city లోని గవర్నమెంటు హాస్పిటల్లో డెర్మటాలజిస్ట్ గా భాద్యతలందుకున్నారు. వస్తూనే దురదలపై ధ్వజమెత్తారు. డ్యూటీలో జాయిన్ అయిన 48 గంటల్లోనే సిటీలో దురదల్ని రూపుమాపాలని 8 మంది పేరు మోసిన దురద గాళ్లకి ట్రీట్ మెంట్ చేశారు.

Vilons:- ఒకడ్ని గోకి మందు రాయాలి.

Ajay:- గోకేది నేను కాదు పుండు గాడు. రేపొద్దున్నే దురద పేట వీథుల్లొ పరిగెత్తిచ్చి పరిగెత్తిచ్చి గోకుతాడు

పుండు:- షెడ్డు బాగుంది ఈమాత్రం ఉండాలి గోక్కోడానికి. జిప్పు కొంచెం తెరిచుంచుకోమ్మ గోక్కోడానికి ఉంటది. అరరె గోళ్ళన్నా పెంచుకోవాల్సిందే. ఒక్కసారి దురద పుడితే నాచెయ్యి నామాటే వినదు.
(హీరో వాల్లందరికి గోకి మందు రాస్తాడు)

Song
దురదలే దురదలే.

పొక్కులే వల్లంతా పొక్కులే.

నా ఎదురుగ ఎవ్వరు ఉన్నా .

నే తిన్నది ఎవ్వరు తిన్నా

దురదలే వారికి దురదలే.

అన్నయ్య నిన్ను గోక మని ఒకడు డబ్బులిచ్చాడు తొందరగ Tea తాగెయ్.

ఎప్పుడైన నా వళ్ళింతే.

అరె ఈ కుళ్ళు కంపు నా Style ఇంతే.

మందు గిందు ఇక లేదింతే.

గోల్లు పెట్టి గోకాలింతే దురదలే.

(Oppolo hospital)
Compounder:-Sir నాపేరు ఆనంద్, Joining Report.

పశుపతి :-ఏ ఊరు నీది

Compounder:-అమలాపురం Sir

పశుపతి :-అమలాపురం లో అమ్మాయిలు బాగుంటారా?

(Scene at vilon's adda )
నాయర్ :-ఏంట్రా ఆ కట్లేంటి ఏమైంది.

మల్లేష్ :-నిన్న ఒకడు గోకాడు.

నాయర్:-ఎలాగోకాడు.

మల్లేష్ :-అదే నాకు అర్థం కాలా, షట్టరేసి మనోళ్ళని పది మందిని గోల్లతో పర పర గోకి మందు రాసాడు .

మోనా :-హెయ్ నాయర్ షట్టరేసి మనోళ్ళని పది మందిని గోకాడు, నాకైతే వాడి దమ్ము కన్పిస్తుంది. తెచ్చి మనదగ్గరుంచుకుంటే పనికొస్తాడు.

హీరో తన Friends తో మురికి గుంటల దగ్గర ఉంటాడు.

అంతలో హీరోయిన్ చీకేసిన తాటికాయ మొఖంతో, ఇసుక బస్తా లాంటి పొట్టతో, చీపురు పుల్లలాంటి కాల్లతో, డ్రైనేజీ గొట్టం లాంటి జీన్స్ ఫ్యాంట్ వేసుకొని దర్శన మిస్తుంది. ఆమెని చూడగానే హీరో హృదయం స్పందించిపోయిద్ది.

(అక్కడికి హీరో కోసం బండగణేష్ వస్తాడు. )

బండగణేష్:-అరె ఇక్కడ పుండు అంటే ఎవడ్రా? ఎవడు బే

Hero:-అన్నయ్య పుండు గాడు కావాలా? ఎవ్వడు గోకితే పొట్టు రేగిపోద్దో వాడే పుండు గాడు నేనే.

చల్ (అని హీరో ని తీసుకు పోతాడు )

హీరో వెళ్లి పోయాక Ambulance లో అక్కడికి పశుపతి చేరుకుంటాడు.

హీరోయిన్ ని చూసి పశుపతి compounder తో ఇలా అంటాడు.

పశుపతి :-రేయ్ British వారు ఏదో దోచుకుపోయారని Indians ఏడుస్తుంటారు ఏంట్రాఅది

Compounder:- Margo Soap, sir
పశుపతి :-ఎవ్వడ్రా చెప్పింది, అదిగో మురికివాడల్లో తిరుగుతుంది చూడు 'Margo' Soap

(Scene at vilon's adda )

నాయర్ :- నువ్వు మాకింద పనిచేస్తావా?

Hero:-నేనెవ్వడికింద పని చేయను పనేంటో చెప్పు నీకెంతా నాకెంతా

నాయర్ :-నువ్వు నీకున్న గజ్జిని అందరికి అంటించాలి. Doctors కు భయపడకూడదు.

Hero:- నీకు భయం అందుకే వాల్లపేరెత్తావ్. నాకు ఎక్కడైతే దురద పెడతదో అక్కడ గోకేయడం అలవాటు.

Hero:-అన్నయ్య ఈ తొక్కలో మీటింగ్ ఏంటో నాకర్థంకాట్ల పది మంది ఉన్నారు. గోకి మందు రాసేస్తే ఇంటి కెళ్ళి పోవచ్చు.

బండగణేష్ :- నువ్వేంట్రా గోకేది, నీకు నిన్న కాక మొన్నొచ్చింది.

Hero:-ఎప్పుడొచ్చిందన్నది కాదన్నయ్య గజ్జిముదిరిందా లేదా?

నాయర్ :-వీడికి కొంచెం దురదెక్కువ.

మోనా:- మనకు కావాల్సింది అదే కదా.

(Scene at night)

Hero:- అంటిచాల్సింది ఎవరికి

నాయర్ :-నారాయణ మనిషికి, Doctors వచ్చారు.

Hero:- మీరెళ్లి వాన్ని గోకండి వాళ్ల పని నేను చూసుకుంటా.

Hero:-Sir, Ointment దొరికింది.

పశుపతి :-రేయ్ నీ health చెక్ చేయాలి ఆగు.

(అటుగా హీరోయిన్ వెళ్తుంది,పశుపతి పిలిచి health చెక్ చేయాలి అంటాడు)

Hero:- అవతల మాకు బోలెడు పనులున్నాయి ఏదో Ointment దొరికింది కదాఅని తెచ్చా,
నన్ను పట్టేసుకుంటే ఎలా? (అంటూ హీరోయిన్ ని వెళ్లి పోమంటాడు,హీరోయిన్ వెళ్లిపోద్ది)

(ఈలోపు విలన్స్ గ్యాంగ్ అక్కడ నారాయణ మనిషిని గోకేసి మందు రాసేస్తారు. )

(రెండో రోజు హీరో హీరోయిన్ లు మురికి వాడల దగ్గర ఎదురుపడతారు. )

Heroine:- Thanks, చేతికేంటి ఎప్పుడు చూసినా కర్చీఫ్ ఉంటుంది.

Hero:- అదా చేతినిండా గజ్జి పోక్కులున్నాయ్. కవర్ చేద్దామని ఇలా కట్టుకుంటా.

Heroine:-నీక్కూడా గజ్జా

Hero:-గజ్జి నాకేమి కొత్త కాదు తరతరాలుగా వస్తుందే.నీక్కూడా అంటున్నావ్ అంటే నీకూ ఉందా? నీకేమైనా ఉంటే
చెప్పు Hospital కి తీసుకెళతా దాని బాధ నువ్వు భరించలేవు.

(హీరొ, హీరొయిన్ ని హాస్పటల్ కి తీసుకు వెళతాడు. Scene at Hospital)

Doctor:-ఏమైంది.

Hero:-ఏమి లేదు. గజ్జి

Doctor:-గజ్జా Dermatologist దగ్గరకు వెళ్లి Prescription తీసుకురా

Hero:- అంత డబ్బు లేదు కాని Ointment పూసేయ్

Doctor:-ఎలాపూస్తారు

Hero:- అన్నయ దురద పుడుతుందిక్కడ.

Doctor:-అయితే ఏంటంటా? మాకూ కొన్ని రూల్స్ ఉంటాయి.

(హీరో తన చేతి కర్చీఫ్ తీసేసి Doctor చేతిని తన చేత్తో రుద్దుతాడు)

Hero:-ఇప్పుడొక పనిచేద్దాం ఇద్దరం Dermatologist దగ్గరకెళదాం నువ్వునేను ఇద్దరం Treatment చేయించుకుందాం.

( Doctor Ointmentపూస్తాడు )

Heroine:-ఇంత మంటతోకూడిన Ointment అవసరమా

Hero:-తప్పదుమరి తగ్గాలంటే

Heroine:-ఏంచేస్తుంటావ్?

Hero:-మనసులో ఏమనుకుంటున్నావో చెప్పేయ్

Heroine:-బహుశ ఖాళీగా ఖాళీగా ఉంటూ, మురికివాడల్లో తిరిగుతూ, పనిపాటాలేని పాకిరి అనుకుంటున్నా.

Hero:- correct మనమదే.

Heroine:-ఖాళీగా ఎందుకు

Hero:-ఖాళీగాఎవడున్నాడు నీకోసం ఇప్పుడు Doctor గాడికి గజ్జి అంటించా కదా మామూలుగా అయితే డబ్బులు తీసుకొని అంటిస్తా.

Heroine:-ఎందుకలా?

Hero:-నీకిప్పుడు చెప్పినా అర్థం కాదులే

(హీరోయిన్ ని ఇంటికి పంపించేస్తాడు. )

Song

గజ్జి గజ్జి చెయ్యంత గజ్జి
దురద పెట్టి చంపస్తదే
దురద దురద వల్లంత దురద
గోళ్లతోటి గోకేస్తనే

అసలేమయిందో తెలియకుందిరో బాబో రాతిరంతా నిదురలేదు ఏమెట్టి గోకాలిరో
ఆ దేవ దేవ దేవ దేవ దేవుడా

ఏమిటీ పొక్కులు ఎన్నడూ చూడలేదే
దీనినే గజ్జనీ ఎవ్వరూ చెప్పలేదే

దేవుడా నా వళ్లు పుచ్చి పోయెను పూర్తిగా

అయినా బాగుంది సమ్మగా
రాతిరంతా నిదురలేదు ఏమెట్టి గోకాలిరో
ఆ దేవ దేవ దేవ దేవ దేవుడా
(పాట అయిపోయాక అక్కడికి పశుపతి చేరుకుంటాడు)
పశుపతి :-రేయ్ ఇంతకుముందు రోడ్డు మీద Ointment దొరికిందని తీసుకొచ్చావ్ నువ్వేకదా
నీకీమధ్య శృతి అనే పిల్ల కూడా దొరికిందట మరినాకు తెచ్చివ్వలేదే
Hero:- Ointment దొరికిందన్నానే అది నాదే చూడు దాని cap కూడా నాదగ్గరే ఉంది,
నువ్వు వాడిన Tablets గవర్నమెంట్ కి లెక్క చెప్పాలి నేను నా ఇష్టం వచ్చినట్లు
వాడుకోవచ్చు, నీ Hospital లో కొత్త Compounder అనుకుంటున్నావా?
శృతి నాదే Ointment నాదే ఎప్పుడిస్తునావ్ Ointment

{Press meet with Dr.సయ్యద్ అ లి బాషా ఖాన్(షిండే)}
షిండే:- పాలు ,Coffee, Tea అన్నీ అందిచ్చారా తాగండి బాగా తాగండి
Press:- Sir, దురదలు భయంకరంగా వ్యాపిస్తునాయి, రోగుల సంఖ్య రోజు రోజు కి ఎక్కువవుతుంది మీరేమంటారు.
షిండే:-మా సంగతి పక్కన పెట్టండి మీరు మాత్రం Camera పట్టుకుని అటు ఇటు తిరుగుతారు.
మేము ఉన్న మందుల పేర్లే మర్చి పోయి నానాసంకలు నాకుతూఉంటే కొత్త కొత్త మందుల పేర్లు రాస్తారు మీరు.
Press:- అయితే ఇప్పుడేమంటారు, కొత్తమందుల పేర్లు రాయకూడదు అంతే కదా
షిండే:- "వరదలా విజృంభిస్తున్న దురద" అనిరాసింది నువ్వేనా? గోక్కోలేక వారు బాధపడుతుంటే నీకు ప్రాస కావాలా? మీలో ఏ ఒక్కడికి Responsibility లేదు, Responsibility ఫీలయ్యేది మా Medical Department, ఎప్పటికైనా వారికి తగ్గిస్తాం. ఇక వెళ్లి పోండి.
Press(One person):-ఆగండి sir, కొంచెం పాలు మిగిలిపోయాయి తాగి వెళ్లి పోతా.
షిండే:- అరే పాగల్ అవి పాలు కావురా అది గజ్జిమందురా భై. సాలె Hospital లో ఉన్న కాస్త మందు
నువ్వు తాగేశావ్.
(తర్వాత జాలిమ్ భాయ్ India కి వస్తాడు, షిండేని బంధిస్తాడు. )
జాలిమ్ భాయ్:- రేయ్ నావళ్లకు సగంమంది కి తగ్గించేశావు కదరా, రేయ్ రేయ్ నిన్నిలా కాదురా రేయ్.
షిండే:-జాలిమ్ భాయ్ నీకు correct Doctor తగల్లేదురా. Blood, Blood కారుద్ధి.
జాలిమ్ భాయ్:-ఏదీ కారలేదే
షిండే:- ముందు మందు రాస్తే హాయిగా ఉంటది. తర్వాత గోకితే మంటగా ఉంటది. ఆతర్వాత కారేది బ్లడ్డే.అరె జాలిమ్ భాయ్ నీకు తెలియకుండానే మీ గ్యాంగ్ లో ఒక Secret Dermotologist ఉన్నాడురా.
జాలిమ్ భాయ్:-రేయ్ రేయ్ రేయ్ రేయ్ ఎవ్వడో చెప్పు.
షిండే:-అమ్మా ఆశ దోశ అప్పడం వడ, నేను చెప్పను, వాడి నాన్న పేరు సూర్య నారాయణ, దమ్ముంటే వాడెవ్వడో కనుక్కో.

జాలిమ్ భాయ్:-నమస్కారం సూర్యనారాయణ గారు మీరు రిటైర్డ్ Dermotologist అంట నిజాయితి గల Doctor అట.

మీ కొడుకు కృష్ణమనోహర్ ఎక్కడ. రేయ్ సర్ కొడుకుని తీసుకొని రండ్రా.

సూర్యనారాయణ :-కృష్ణ మనోహర్ M.B.B.S

India Medical Service 15th batch.
Batch number 32567
Trained at Osmaniya University.
Topper in the batch.
జాలిమ్ భాయ్:-ఎంచేస్తుంటాడు.

He is under cover, 24 hours on duty.
జాలిమ్ భాయ్:-మీరు చచ్చి పోతే మీశవాన్ని చూడడానికి వస్తాడా?

సూర్యనారాయణ:-వస్తాడు.

(సూర్యనారాయణ ను జాలిమ్ భాయ్ చంపేస్తాడు. )

అప్పుడు కారులోంచి వాళ్ల నాన్న శవాన్ని చూడడానికి కృష్ణమనోహర్ పరిగెత్తు కుంటు వస్తాడు. ఆ కృష్ణమనోహర్ ఎవరో కాదు మన పుండు గాడే. అంటే ఇన్ని రోజులు దురద పేషంట్ లా ఉండి దురద గాళ్లకి ట్రీట్ మెంట్ చేశాడన్న మాట.

(చివరికి జాలిమ్ భాయ్ గాడికి కూడా ట్రీట్ మెంట్ ఇచ్చి అందరికి తగ్గిస్తాడు. )

ఒక్కసారి దురద పుడితే నాచెయ్యి నామాటే వినదు.